ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సంగారెడ్డి

20

గురువారం 24 ఆగస్టు 2017

శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి

- దుష్టశక్తులపై పోలీసు మూడో కన్ను
- సోషల్ మీడియా వార్తలను పట్టించుకోవద్దు
- చట్టవ్యతిరేకులపై కఠిన చర్యలు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



సంగారెడ్డిలో నిర్వహించిన శాంతి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

4





కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాకు అందించేందుకు నిర్మించనున్న సబ్‌కెనాల్‌పై బుధవారం నారాయణఖేడ్‌లో జిల్లా కలెక్టర్ మాణిక్‌రాజ్‌కన్నన్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. జిల్లాలోని హత్నూర, పుల్‌కల్, నారాయణఖేడ్, కల్హేర్, అందోలు మండలాల గుండా ఈ కాల్వ వెళ్తుంది. అయితే రైతులకు అవగాహన కల్పించి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేలా జిల్లా యంత్రాంగం చేయలేకపోయింది. ప్రజాప్రతినిధులు, పలు పార్టీలు, సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

కాళేశ్వరం సబ్ కెనాల్‌కు జై

రైతులు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి

- చిత్తశుద్ధితో చేపట్టాలే తప్ప మభ్యపెట్టడానికి వద్దు : ప్రతిపక్షాలు
- రైతుల సంక్షేమం, బంగారు తెలంగాణ కోసమే ప్రాజెక్టు : టీఆర్ఎస్

రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలి

రాష్ట్రంలోని సాగు భూముల అభివృద్ధికే ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తున్నది. గోదావరి దిగువన మేడిగడ్డ వద్ద ప్రాజెక్టును నిర్మించడం వల్ల రాష్ట్రంలోని 13 జిల్లాలోని రైతాంగానికి 18.26 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. ముఖ్యమంత్రి రైతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందువల్లే ఆయనకు రైతు అవార్డు కూడా వచ్చింది. రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ స్వాగతించాలి.

- జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్



4

ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటాం

కాళేశ్వరం ప్రాజెక్టు సబ్‌కెనాల్ నిర్మాణం ద్వారా సంగారెడ్డి జిల్లాలోని హత్నూర, అందోల్, నారాయణఖేడ్, కల్హేర్, పుల్‌కల్ మండలాల్లోని 38 గ్రామాల్లో 35,772 ఎకరాలకు సాగునీరు అందనుంది. అందువల్ల పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం.

- జిల్లా కలెక్టర్, మాణిక్‌రాజ్ కన్నన్



సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి

ఉద్యోగులు, జర్నలిస్టులకు వెల్‌నెస్ కేంద్రం

- ఏర్పాటు పనులు వేగవంతం
- నెల రోజుల్లో అందుబాటులోకి
- జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కొనసాగుతున్న పనులు

20

ఈ-పాస్ కావడం లేదు

- పనిచేయని ఈ-పాస్ యంత్రాలు
- అందని సిగ్నల్స్
- రేషన్ సరుకుల కోసం కార్డుదారుల ఎదురుచూపులు
- తల పట్టుకుంటున్న డీలర్లు

5



మొగుడంపల్లిలో సరుకుల కోసం దుకాణం వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు

మెడికల్ కళాశాల కోసం రిలే నిరాహార దీక్ష

- సెప్టెంబర్ 10 నుంచి 20 వరకు చేపడతాం : మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

5

మద్యాన్ని ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు

విక్రయిస్తే కేసులే



• చంద్రయ్య, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఇంటర్వ్యూ

సంగారెడ్డి అర్బన్ : జిల్లాలోని వైన్ షాపుల్లో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ రేటుకు మద్యం విక్రయిస్తే దుకాణ యాజమానులపై కేసులు నమోదు చేస్తామని సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.చంద్రయ్య హెచ్చరించారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని వైన్‌షాపులున్నాయి? అధిక ధరలకు మద్యం విక్రయించిన దుకాణాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు?

జిల్లాలో 83 వైన్ షాపులున్నాయి. ఇటీవల పటాన్‌చెరు, నారాయణఖేడ్ ప్రాంతంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో నాలుగు కేసులు నమోదు చేశాం.

జిల్లా పరిధిలో ఎన్ని కల్లు దుకాణాలున్నాయి? వాటిలో ఎన్నింటికి అనుమతులున్నాయి?

జిల్లా పరిధిలో 209 సొసైటీలున్నాయి. వాటిలో 324 కల్లు దుకాణాలున్నాయి. వీట్నన్నంటికీ అనుమతులున్నాయి.

జిల్లాలో గుడుంబా, సారా కదలికలు ఏమైనా ఉన్నాయా? నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

దాదాపు జిల్లాలో వందశాతం పూర్తిగా నిర్మూలించాం. ఇందుకోసం ప్రజల్లో అవగాహన సదస్సులు, ముమ్మర దాడులు నిర్వహిస్తున్నాం.

గ్రామాల్లో బెల్టు షాపులు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలున్నాయి? వీటి నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇటీవల జిల్లాలోని ఆయా గ్రామాల్లో బెల్టు షాపులున్న సమాచారం మేరకు దాడులు చేసి 12 కేసులు నమోదు చేశాం. ఫిర్యాదులు ఏమైనా వస్తే కఠిన చర్యలతోపాటు బైండోవర్ చేస్తాం.

జోనల్ వ్యవస్థ రద్దుతో నష్టం



• సత్యనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు

సంగారెడ్డి అర్బన్ : జోనల్ వ్యవస్థ రద్దు చేయడం వల్ల వైద్య ఉద్యోగుల తీవ్ర నష్టం ఏర్పడుతుంది. వైద్య ఆరోగ్య శాఖలో జోనల్ క్యాడర్ అయిన హెచ్‌ఈవో, స్టాఫ్‌నర్సు, సీనియర్ అసిస్టెంట్, హెచ్‌ఈ, ఆప్తమాలిక్ అసిస్టెంట్, ఏపీఎంవో, హెచ్‌ఎస్(ఎం)(ఎఫ్) పీహెచ్‌ఎస్ అధికారులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మూడంచెల ఉద్యోగ వ్యవస్థ అయిన రాష్ట్ర, జోనల్, జిల్లా విచ్ఛిన్నమైంది. పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను 31 జిల్లాలు చేసిన మాదిరిగానే జోన్‌లను 6 నుంచి 8 దాకా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీరాజ్‌లో కొనసాగుతున్న మూడంచెల వ్యవస్థ అయిన జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల మాదిరిగానే మూడంచెల వ్యవస్థ కొనసాగించాలి.

ఉద్యోగపర్వం

భక్తుల కొంగుబంగారం దుర్గమ్మ

• సంగారెడ్డిలోని నలందానగర్‌లోని ఆలయం ప్రత్యేకత



సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డి పట్టణంలోని నలందానగర్‌లో ప్రసిద్ధి గాంచిన దుర్గమ్మ మాత భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది. కొనేళ్ల నుంచి అమ్మవారికి నిత్యం పూజలు కొనసాగుతున్నాయి. ఇక్కడ ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. అలాగే బోనాల ఊరేగింపుతో పాటు పోతురాజుల విన్యాసాలు అంగరంగవైభవంగా సాగుతాయి. అమ్మవారిని దర్శించుకుంటే అంతా శుభమే కలుగుతుందని భక్తుల నమ్మకం. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. సంగారెడ్డి పట్టణంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి తరలివస్తుంటారు.

భక్తి

భూమి కొంటున్నారా.. ఈ విషయాలు తెలుసుకోండి

తెలుసుకుందాం



జీవితం మొత్తం సంపాదించిన సొమ్ముతో కొందరు ఎంతో కొంత వ్యవసాయ భూమి కొనుగోలు చేయాలనుకుంటారు. అయితే భూమిని కొనుగోలు చేసే ముందు ఈ దిగువ రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలు పరిశీలించి వివాద రహితమని నిర్ధారించుకున్నాక భూమిని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు నిపుణులు.

\- సదాశివపేట

రికార్డు పేరు	
1. సేత్వార్	**స్టెప్-1** 1. సేత్వార్‌లో భూమి వివరాలు, ఖాతాదారునిగా, పట్టాదారు కాలంలో ఎవరైనా రైతు పేరు నమోదైన్నట్లయితే ఈ భూమిని పట్టాభూమిగా పరిగణించవచ్చు. 2. సర్వే నంబరుకు ఎదురుగా భూమి వివరాల్లో గైరాన్ లేదా అనుభవదారుని కాలంలో ప్రభుత్వం, పరంపోగు, బంచెరాయి అని నమోదై ఉంటే సర్వే నంబరు భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించాలి.
2. ఖాస్రాపహాణీ 1954-1955	**స్టెప్-2** 1. ఒక వేళ సర్వే నంబరు పట్టా భూమిగా ఖాస్రాపహాణీలో నమోదైతే 3వ స్టెప్‌నకు వెళ్లాలి. 2. ఒక వేళ సర్వే నంబరు ఈనాం భూమిగా నమోదైతే విక్రయదారుని వద్ద ఆర్డీఓ జారీ చేసిన (ఓఆర్‌సీ) భూస్వాదీన హక్కు సర్టిఫికెట్ ఉండాలి. 3. ఒక వేళ సర్వే నంబరులోని ఈనాం భూమిని మత సంస్థలకు, ఆలయాలకు ఇచ్చినట్లయితే ఆ భూమిని కొనుగోలు చేయరాదు.
3. రక్షిత కౌలుదారు రిజిష్టర్ 1951-52	**స్టెప్-3** 1. రక్షిత కౌలుదారు రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరి పేరు నమోదు లేకుంటే తదుపరి విచారణకు వెళ్లాలి. 2. ఈ రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరైనా నమోదై ఉంటే నమోదైన భూమి నుంచి పట్టాదారు 60 శాతం భూమికి, రక్షిత కౌలుదారు 40 శాతం భూమిని పొందుటకు హక్కును కలిగి ఉంటాడు. అందువల్ల పట్టాదారుని వద్ద కొనుగోలు చేసినట్లయితే పట్టాదారుని హక్కైన 60 శాతం వాటాకు లోబడి ఉన్న భూమిని మాత్రమే కొనుగోలు చేయాలి. 3. రక్షిత కౌలుదారుని వాటా అయిన 40 శాతం భూమిని అమ్మినట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు.
4. సీలింగ్ రిజిష్టర్	**స్టెప్ - 4** 1. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదు కాకపోతే భూమి కొనుగోలు చేయొచ్చు. 2. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదై ఉంటే అట్టి భూమిని కొనుగోలు చేయరాదు.
5. ఆర్‌ఓఆర్ 1979-19801989-90	**స్టెప్-5** 1. ఆర్‌ఓఆర్ పహాణీలో విస్తీర్ణం, ఖాస్రాపహాణీ విస్తీర్ణం ఒకటిగా ఉన్నది లేనిది చూడాలి. ఒకటిగా ఉంటే భూహక్కు బదలాయింపు చట్ట సమ్మతం మేరకు జరిగినట్టయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. ఒక వేళ పట్టాదారుడి పేరు పట్టాదారు, అనుభదారుడి గడిలలో వేరుగా ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
6. గత 12 సంవత్సరాల పహాణీలు	**స్టెప్-6** 1. విక్రయదారుని పేరు పట్టాదారునిగా, అనుభదారునిగా నమోదై ఉంటే ఆ భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. విక్రయదారుని పేరు రెవెన్యూ రికార్డుకు నమోదు లేనిచో పహణీలలో క్రయవిక్రయాలు నమోదు హక్కులు సంక్రమించిన విధానాన్ని పరిశీలించి చట్టపరంగా హక్కులు బదిలీ కానట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
7. ప్రస్తుత సంవత్సర పహాణీ	**స్టెప్-7** 1. విక్రయదారు పేరు పట్టాదారునిగా, అనుభవదారునిగా నమోదైతే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. విక్రయదారుని పేరు అనుభవదారుని పేరు నమోదులో వ్యత్యాసం ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
8. 22 - ఎ- రిజిష్టరు	**స్టెప్-8** 1. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 22-ఎ ప్రకారం క్రయవిక్రయాల నిషేధిత రిజిష్టరుకు నమోదు కాని భూముల్ని కొనుగోలు చేయొచ్చు. 2. పై చట్టం ప్రకారం అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భూములపై క్రయవిక్రయాలను నిషేధించారు. ఉదాహరణకు ప్రభుత్వ అసైన్డ్ భూములు, సీలింగ్, దేవాదాయ, వక్ఫ్, భూసేకరణ ప్రజా ప్రయోజనార్థం క్రింద ఉపయోగిస్తున్న భూములను కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. అలాంటి జాబితాలోని భూములను కొనుగోలు చేయరాదు.
9. ఎంకంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)	**స్టెప్-9** 1. సర్వే నంబరులోని భూమి ఒకరి నుంచి మరొకరికి ఏ విధంగా బదలాయించినారో, భూమి కొనుగోలు చేసిన వారికి సంక్రమించిన భూమి సరైనదిగా దిగా రుజువైతే అలాంటి సర్వే నంబరు భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. సర్వే నంబర్ భూమి అమ్మకం చట్ట పరిధిలో నిర్వహించనట్లయితే, వాస్తవ పట్టాదారు నుంచి భూమి కొనుగోలు చేయనట్లయితే అలాంటి సర్వే నంబరు భూమి హక్కులు ఒకరి నుంచి మరొకరికి బదలాయించకూడదు. దీనిని చట్టం సమ్మతించదు. ఇలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.

బాలుడి మృతికి కారణమైన

డ్రైవర్ అరెస్టు, రిమాండ్

గుమ్మడిదల: తప్పతాగి బాలుడి మృతికి కారణమైన డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు బొల్లారం సీఐ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కథనం ప్రకారం... ఈనెల 20న సాయంత్రం మద్యం మత్తులో వాహనం నడుపుతూ బొల్లారంలో గ్రామానికి చెందిన మాస్టర్ అశ్వంత్ టైరు క్రింద పడి మృతి చెందడం జరిగిందన్నారు. బాలుడి మృతికి కారణమైన కారు డ్రైవర్ గడ్డమీది రాముడుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

నిజాయితీ చాటుకున్న 'గురుకుల' లైబ్రేరియన్



ఫణి సుందర్

నారాయణఖేడ్: నారాయణఖేడ్ గురుకుల పాఠశాలలో లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఫణిసుందర్ బస్సులో తనకు లభించిన ఇతరుల బ్యాగును వారికిచ్చి తన నిజాయితీని చాటుకున్నాడు. ఫణిసుందర్ బుధవారం హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్ రావడానికి సంగారెడ్డి వరకు ఒక బస్సులో వచ్చాడు. అక్కడి నుంచి నారాయణఖేడ్ రావడానికి మరో బస్సులో ప్రయాణం చేశాడు. బస్సులో తన పక్కన కూర్చున్న మరో వ్యక్తి బ్యాగు కూడా ఫణిసుందర్ బ్యాగు మాదిరిగానే ఉండడంతో జోగి పేటలో దిగిన ప్రయాణికుడు ఫణిసుందర్ బ్యాగును తీసుకొని దిగిపోయాడు. అనంతరం ఫణిసుందర్ నారాయణఖేడ్ చేరుకున్నాక తన వద్ద ఉన్న బ్యాగును తెరిచి చూడడంతో అందులో రూ.50 వేల నగదు ఇతర సామగ్రి ఉంది. ఇది తనది కాదని తెలుసుకొని బ్యాగులో ఉన్న సమాచారం మేరకు ఆ బ్యాగు యజమానికి సమాచారం అందించారు. ఆ బ్యాగు జోగిపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న క్రిష్ణంరాజుది కావడంతో ఆయనకు బుధవారం సాయంత్రం అప్పగించాడు. గురుకుల పాఠశాల లైబ్రేరియన్ ఫణిసుందర్ నిజాయితీని పలువురు అభినందించారు.

రైతులకు కొనలు తుంచే యంత్రాలు



కొనలు తుంచే కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఏవో ప్రసాద్

సంగారెడ్డి రూరల్: రైతులకు కంది పంటలో కొనలు తుంచే యంత్రాలను ఆత్మకమిటీ అధ్వర్యంలో ఉచితంగా సరఫరా చేయనున్నట్టు వ్యవసాయ శాఖ మండల అధికారి ఏవీజీకే ప్రసాద్ తెలిపారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామంలో బుధవారం రైతు యాదయ్య కంది చేనులో కొనలు తుంచే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంటలో కొనలు తుంచడం వల్ల పక్కనుంచి కొమ్మలు అదనంగా వచ్చి పూత అధికంగా వస్తుందన్నారు. కంది కొనలు తుంచడానికి కొనలు తుంచే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు ఆత్మకమిటీ అధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్, ఏజేఎం అంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

బంగారు నగల 'మెరుగు' దొంగలు

• 5 తులాల నగలను అపహరించిన దుండగులు

అక్కన్నపేట: ఓ వృద్ధురాలి నగలను మెరుగు పెడుతామని నమ్మించి ఉడాయించిన సంఘటన మండలంలోని కుందన్‌వాణిపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన అన్నాడి మల్లవ్వ అనే వృద్ధురాలు బుధవారం ఇంటి వద్ద ఒక్కతే ఉంది. కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు. గ్రామానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు బంగారు ఆభరణాలకు మెరుగు పెడతామని చెప్పి మల్లవ్వ ఇంటికి వచ్చారు. దీంతో ఇంట్లో ఉన్న 5 తులాల బంగారు ఆభరణాలను మల్లవ్వ తీసుకువచ్చి వారికి ఇచ్చింది. వారి దగ్గర ఉన్న పౌడర్‌తో బంగారానికి మెరుగుపెట్టడానికి నీరు కావాలని దుండగులు మల్లవ్వను అడిగారు. నీరు తీసుకురావడానికి మల్లవ్వ ఇంట్లోకి వెళ్లింది. నీరు తీసుకుని వచ్చే సరికి ఇద్దరిలో ఒకడు ఉడాయించాడు. అక్కడున్న మరో వ్యక్తి బంగారానికి మెరుగు దిద్దామని, అరగంట వరకు ఆభరాణాలను సంచిలో నుంచి బయటకు తీయొద్దని చెప్పి వెళ్లాడు. అనుమానం వచ్చిన మల్లవ్వ అందులో చూసే సరికి బంగారం లేదు. దీంతో లబోదిబో మంటూ మొత్తుకుంది. చుట్టు పక్కల వారు వచ్చి గ్రామంలో వెత కగా వారు అప్పటికే పరారయ్యారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పైకప్పు పెచ్చులూడి విద్యార్థినులకు గాయాలు



తరగతి గదిలో పెచ్చులూడిన దృశ్యం

కోహీర్: కోహీర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి గది పైకప్పు పెచ్చులూడి ఉర్దూ మీడియంకు చెందిన తినియత్, ఉజ్మ అనే విద్యార్థినులకు స్వల్పగాయాలయ్యాయి. పెచ్చులూడిన వెంటనే విద్యార్థులు అప్రమత్తంకావడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. బాలికల ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరడం వల్ల పెచ్చులూడిందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో పాఠశాల ఆవరణలోని శిథిలావస్థకు చేరిన తరగతి గదులను కూల్చివేశారు. వాటి స్థానంలో ప్రస్తుతం ఎంఎస్‌డీపీ పథకం కింద విడుదలైన నిధులతో నూతన భవనాన్నిని ర్మిస్తున్నారు. ఈ పాఠశాలలో 6నుంచి 10వ తరగతి వరకు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలో 400మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతానికి కేవలం మూడే తరగతి గదులు ఉండడం వల్ల విడతల వారిగా ఉదయం తెలుగు మీడియం, మధ్యాహ్నం ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. అధికారులు వెంటనే నిర్మాణంలో ఉన్న నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి సమస్య తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థినులపై రసాయన దాడిలో నిందితుల అరెస్ట్

• 10 మంది యువకులకు రిమాండ్



వివరాలను వెల్లడిస్తున్న పుల్కల్ ఏఎస్ఐ రాములు

జోగిపేట: జోగిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని వెండికోల్ గ్రామ దారిలో మంగళవారం విద్యార్థినులపై జరిగిన రసాయన దాడి కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్నామని పుల్కల్ ఏఎస్ఐరాములు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం జోగిపేటలో విలేకరుకు వివరించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పలువురు విద్యార్థినులు తమ కళాశాల సమయం ముగిసిన అనంతరం మంగళవారం కళాశాల బస్సులోనే తమ ఇళ్లకు వెళ్తుండగా పుల్కల్ మండలం వెండికోల్ దారిలో శివంపేట వద్ద పలువురు యువకులు బస్సును ఆపి విద్యార్థినులపై రసాయన దాడి జరిపిన సంగతి విదితమే. ఈ కేసుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఏఎస్ఐ రాములు తెలిపారు. దర్యాప్తులో భాగంగా దాడి బాధితులైన విద్యార్థినులు, బస్సులోని ఇతర విద్యార్థులు తెలిపి న ఆనవాళ్ళ ప్రకారం దర్యాప్తు జరుపగా ఒక అనుమానితుడిని పట్టుకుని విచారించగా అతడు నేరం ఒప్పుకోవడమే గాకుండా ఇందులో ప్రమేయం ఉన్న అందరి పేర్లనూ వెల్లడించారన్నారు. ఈ మేరకు అందరినీ అదుపులోకి తీసుకుని విచారించగా వారంతా ఆ నేరం చేశామని ఒప్పుకున్నారన్నారు. పుల్కల్ మండలం శివ్వంపేట, గొంగ్లూర్, సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామాలకు చెందిన ఈదులకంటి ఆంజనేయులు, దేవుని శ్రీనివాస్, నత్తి సతీష్, దేవుని ఉదయ్ కిరణ్, మిర్యాల విష్ణు, జోగుప్రశాంత్, సమర సింహారెడ్డి, భానుప్రసాద్, దత్తును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని ఏఎస్ఐ రాములు తెలిపారు. డీఎస్పీ సూచన మేరకు నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టలేదని ఏఎస్ఐ పేర్కొన్నారు.

చేర్యాల పట్టణంలో పట్టపగలే చోరీ

• రూ. లక్ష నగదు అపహరణ



బాధితుడు చల్లా లక్ష్మారెడ్డి

చేర్యాల: చేర్యాల పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని పాత బస్టాండు వద్ద బుధవారం పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ రిటైర్డు ఉపాధ్యాయుడికి చెందిన రూ. లక్ష నగదును దుండగులు అపహరించుకుపోయారు. మద్దూరు మండలం భైరాన్‌పల్లి గ్రామానికి చెందిన చల్లా లక్ష్మారెడ్డి బుధవారం మధ్యాహ్నం చేర్యాల అంగడి బజారులోని ఎస్బీఐలో తన ఖాతానుంచి రూ. లక్ష నగదును విత్‌డ్రా చేసుకున్నాడు. డబ్బు ఉంచిన బ్యాగును తన టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ డిక్కీలో భద్రపరిచి తాళం వేసి పాత బస్టాండు సమీపంలోని జగదాంబ క్లాత్‌షోరూం వద్దకు చేరుకున్నాడు. షాపు ఆవరణలో మోపెడ్‌ను నిలిపి దుస్తులు కొనుగోలుచేశాడు. తిరిగి వాహనం వద్దకు వచ్చి చూసేసరికి డిక్కీ తెరిచి ఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు డిక్కీ తెరిచి రూ. లక్ష నగదుతోపాటు బ్యాంకు ఖాతా పాసు బుక్కులు ఏటీఎం, హెల్త్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలను అపహరించుకుపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. పాత బస్టాండు సమీపంలో ఉన్న సీసీ పుటేజీ పరిశీలించినా నిందితులను గుర్తించలేకపోవడంతో బాధితుడు ఆందోళన చెందుతున్నాడు.

రాజీవ్ రహదారిపై బోల్తా పడిన కారు

• ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బెజ్జంకి: మండలంలోని గాగిల్లాపూర్, బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల మధ్య రాజీవ్ రహదారిపై బుధవారం కారు బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. సిద్దిపేటకు చెందిన గర్భిణీ అయిన పూజితకు కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించేందుకు ఆమె భర్త ప్రభాకర్‌రెడ్డి కారులో తీసుకువస్తున్నారు. అయితే, కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో పూజిత, ఆమె భర్తతోపాటు కారులో ఉన్న మరొకరు గాయపడ్డారు. పూజిత చేతికి బలమైన గాయం అయింది. వారిని 108లో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

బోల్తా పడిన కారు



విద్యుత్ చౌర్యం చేసిన వ్యక్తిపై కేసు

• ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్‌రావు

సంగారెడ్డి రూరల్: విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సర్దన మండలం హవేలి ఘన్‌పూర్ గ్రామానికి చెందిన పుట్టి వెంకటేశం అక్రమ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉన్న విషయాన్ని తెలుసుకుని దాడులు నిర్వహించామని తెలిపారు. అక్రమంగా విద్యుత్‌ని వినియోగిస్తున్న వెంకటేశం పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని ఆయన వెల్లడించారు.

ప్రమాదంలో యువకుడి దుర్మరణం



బాలరాజు మృతదేహం

జగదేవ్‌పూర్: బుధవారం రాత్రి జగదేవ్‌పూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. బస్వాపూర్ గ్రామానికి చెందిన బరిగె బాలరాజు(30) జగదేవ్‌పూర్‌నుంచి గ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. గొల్లపల్లి చౌరస్తాకు చేరుకోగానే బైక్‌ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో బాలరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. జగదేవ్‌పూర్ ఎస్ఐ వీరన్న కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయిలకు ఏసీపీ కౌన్సెలింగ్

సిద్దిపేట క్రైం: జిల్లా కేంద్రంలోని ఖాదర్‌పురలో బుధవారం ఆకతాయిగా తిరుగుతూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇద్దరు యువకులను షీ టీమ్ పట్టుకుని ఏసీపీ నర్సింహారెడ్డి ఎదుట హాజరుపరిచింది. దీంతో ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వహించి, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షీ టీమ్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

అనారోగ్యంతో పూజారి మృతి

మద్దూరు: బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ పూజారి సిద్దాపురం రామప్ప(35) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. రామప్ప మృతి పట్ల ఆలయ చైర్మన్ కూకట్ల బాల్‌రాజ్, గ్రామ నాయకులు సంతాపం ప్రకటించారు. ప్రభుత్వం రామప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

నేడు తెలంగాణ సాహిత్య పరిశోధనా కేంద్రం ప్రారంభం

సిద్దిపేట కల్చరల్: కేవీ.రాఘవాచారి స్మారక సాహిత్య పీఠం తెలంగాణ సాహిత్య పరిశోధనా కేంద్రాన్ని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈరోజు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి, కేవీ రమణాచారి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

కాళేశ్వరం సబ్ కెనాల్‌కు సై



నారాయణఖేడ్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న కలెక్టర్ మాణిక్‌రాజ్ కన్నన్, జేసీ వెంకటేశ్వర్లు

• రైతులు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి • చిత్తశుద్ధితో చేపట్టాలే తప్ప మభ్యపెట్టడానికి వద్దు : ప్రతిపక్షాలు

• రైతుల సంక్షేమం - బంగారు తెలంగాణ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు : టీఆర్‌ఎస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి/నారాయణఖేడ్ : గోదావరి నదికి దిగువన మేడిగడ్డ వద్ద నిర్మించనున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో నిర్మించ తలపెట్టిన సబ్ కెనాల్‌కు ప్రజలు సంసిద్ధత వ్యక్తం చేశారు. సబ్‌కెనాల్ నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ మాణిక్‌రాజ్ కన్నన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణాలోని 13 జిల్లాల పరిధిలో 18.26 లక్షల భూమి సాగులోకి రానున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి సింగూరు వరకు కెనాల్ నిర్మించనున్నారు. అక్కడి నుంచి నారాయణఖేడ్ వరకు సబ్ కెనాల్ నిర్మించడం ద్వారా సంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాల్లో గల 38 గ్రామాల పరిధిలో 35,772 ఎకరాల భూమికి సాగు నీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించుకున్నది. సబ్ కెనాల్ నిర్మించనున్న జిల్లాలోని నాలుగు మండలాల్లో రైతుల్లో జిల్లా యంత్రాంగం అవగాహన కల్పించి వారిని ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయలేకపోయింది. కేవలం ప్రజాప్రతినిధులు, పలు పార్టీలు, సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతిస్తున్నప్పటికీ సర్వే లోపభూయిష్టంగా సాగిందన్నారు. 15 వందల కిలోమీటర్ల నుంచి సాగునీటిని తీసుకు రావడం సాధ్యమేనా అనే అనుమానాలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. డీపీఆర్ ప్రకటించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ దశ దిశ మారుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నందునే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు కూడా వచ్చిందన్నారు. గత పాలకులు ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా ప్రాజెక్టు నిర్మించి తీరుతామన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో జేసీ వాసం వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఎస్ఈ మధుసూదన్, ఈపీటీఆర్టీ ప్రతినిధి కవిత, పర్యావరణ ఇంజనీర్ బద్రి గిరి, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును స్వాగతించాలి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని అందరూ స్వాగతించాలి. బంగారు తెలంగాణ కళ సాకారం కానుంది. ప్రాజెక్టు నిర్మాణాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలి. సబ్‌కెనాల్ ద్వారా జిల్లా సాగుభూములకు పుష్కలంగా నీరందుతుంది.

- మురళీధర్‌యాదవ్, టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు

ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా నిర్మించి తీరుతాం



రైతుల ప్రయోజనాల కోసం ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా ప్రాజెక్టులు నిర్మించి తీరుతాం. గత పాలకులు ప్రాజెక్టులు, చెరువులపై నిర్లక్ష్యం వహించారు. మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ ద్వారా సాగు విస్తీర్ణం పెరిగింది. కాళేశ్వరం సబ్ కెనాల్ నిర్మాణంతో నారాయణఖేడ్ నియోజకవర్గ రైతుల సమస్య తీరుతుంది.

- భూపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే

పుష్కలంగా సాగునీరు



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రైతాంగానికి సాగునీరు పుష్కలంగా అందుతుంది. ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ సహకరించాలి. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా మా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై శ్రద్ధ చూపుతుంది. కాళేశ్వరం ప్రాజెక్ట సబ్ కెనాల్ ద్వారా సంగారెడ్డి జిల్లాకు సాగునీరు రావడం శుభపరిణామం.

- చింతా ప్రభాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే

గత పాలకుల నిర్లక్ష్యంతో సాగునీటి సమస్య



గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో సాగునీటి సమస్య నెలకొన్నది. జల ఒప్పందం ప్రకారం నదీపరివాహక ప్రాంత ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాకే ఇతర ప్రాంతాలకు నీటిని అందించాల్సి ఉంది. గతంలో ఆ ఒప్పందాన్ని అతిక్రమించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

- ఫరీదుద్దీన్, ఎమ్మెల్సీ

లోప భూయిష్టంగా ఈపీటీఆర్టీ సర్వే



కాళేశ్వరం ప్రాజెక్టు సబ్‌కెనాల్ నిర్మాణం కోసం ఈపీటీఆర్టీ సంస్థ నిర్వహించిన సర్వే లోపభూయిష్టంగా ఉంది. ఏడాది కాలం సర్వే చేయాల్సి ఉన్నప్పటికీ రెండు నెలల్లోనే పూర్తి చేసింది. రెండు రోజులు ముందు తెలిపి అభిప్రాయ సేకరణ చేయడం సరికాదు. కాళేశ్వరం నుంచి నారాయణఖేడ్ 1500 కిలోమీటర్ల దూరం ఉంది. ఏ విధంగా సాగునీరు అందించ గల్గుతారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తే స్వాగతిస్తాం.

- సంజీవరెడ్డి, నారాయణఖేడ్ ఎంపీపీ

20 టీఎంసీల నీరివ్వాలి

నారాయణఖేడ్ నియోజకవర్గ రైతులకు ప్రయోజనం చేకూరాలంటే 20 టీఎంసీల నీటిని ఇవ్వాలి. ముందుగా డీపీఆర్ ప్రకటించి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే బాగుండేది.

- మాణిక్యం, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు

సహకరించాలి

సాగు భూముల అభివృద్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కెనాల్‌ను నిర్మిస్తున్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలి. భూములు కోల్పోయే రైతులకు అండగా నిలుస్తాం.

- హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్

భూగర్భ జలాలు పెరుగుతాయి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. సాగుకు నీరు అందుబాటులో ఉంటుంది.

- మేరేటి రాంప్రసాద్ రెడ్డి, విశ్రాంత ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

లక్ష ఎకరాలకు సాగునీరివ్వాలి

ప్రభుత్వ హామీ ప్రకారం నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ సబ్ కెనాల్ వల్ల రెండు మండలాలకే ప్రయోజనం చేకూరుతుంది. నియోజకవర్గ రైతులందరికీ ఫలితం అందేలా చేపట్టాలి.

- సంగీత షెట్కార్, జడ్పీటీసీ

ప్రాజెక్టు నిర్మాణంతో రైతులకు ప్రయోజనం

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందరూ సహకరించాలి

-రాఘవేందర్‌రెడ్డి, తెలంగాణ రైతు సమితి

తీరనున్న ఖేడ్ రైతుల సమస్య

కాళేశ్వరం సబ్ కెనాల్ నిర్మాణంతో నారాయణఖేడ్ రైతుల సమస్య తీరనుంది. జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మల్‌శెట్టి, జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం చైర్మన్

ప్రజలకు దక్కని అవకాశం

నారాయణఖేడ్ : కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కెనాల్ నిర్మాణంపై పర్యావరణానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నారాయణఖేడ్‌లోని మా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ అభిప్రాయ సేకరణలో ఆయా పార్టీల నాయకులే పోటీలు పడి అభిప్రాయాలు తెలిపినప్పటికీ ప్రజలకు మాత్రం అవకాశం దక్కకలేదు. కార్యక్రమానికి వచ్చిన రైతులు నిద్రలోకి జారుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దిలీప్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, మాజీ చైర్మన్ చీనూరి భాస్కర్, ఎస్టీసెల్ కాంగ్రెస్ నాయకుడు భీంరావు నాయక్, బంజారా సేవాలాల్ సంఘం నాయకులు రమేష్ చౌహాన్, బీసీ సంఘం నాయకులు రామక్రిష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాసిత్, తదితరులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు.



ప్రజాభిప్రాయ సేకరణలో నిద్రపోతున్న రైతు

శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి

- దుష్టశక్తులపై పోలీసు మూడో కన్ను
- సోషల్ మీడియా వార్తలను పట్టించుకోవద్దు
- చట్టవ్యతిరేకులపై కఠిన చర్యలు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



శాంతి సమావేశానికి హాజరైన నాయకులు, ప్రజలు

సంగారెడ్డి రూరల్ : వినాయకచవితి, బక్రీద్ పండగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిలా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు. సంగారెడ్డిలోని పోలీస్ కల్యాణమండపంలో బుధవారం నిర్వహించిన శాంతి సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. శాంతి సామరస్యాల సమావేశాన్ని కేవలం పండగల సందర్భంలోనే నిర్వహించుకోకుండా ప్రతి నెలలో ఒకరోజు సమావేశం అవుదామని తెలిపారు. మన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. గత సంవత్సరం కూడా హిందూ, ముస్లిం అనే తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి పరస్పరం సహకరించుకుంటూ పండగలను ఆనందంగా జరుపుకున్నామని అదే విధంగానే ఈ ఏడు కూడా సంతోషంగా కలిసికట్టుగా ఉంటూ పండగలను ఆహ్లాదకర వాతావరణంలో చేసుకుందామని ఆకాంక్షించారు. దుష్టశక్తులపై పోలీసు మూడో కన్ను నిఘా పెడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రత కట్టుదిట్టం చేయనున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఒకరి భావాలను కించపరిచేలా వచ్చే వార్తలు, కాని కొందరు పనికట్టుకుని చేసే దుష్ప్రచారాలను పట్టించుకోవద్దని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఘర్షనకు పాల్పడవద్దని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. శాంతికి భంగం కలిగించే చట్టవ్యతిరేకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన వారు తమ సూచనలు, సలహాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, తహసీల్దార్ విజయ్‌కుమార్, పట్టణ సీఐ రామకృష్ణరెడ్డి, రూరల్ ఎస్ఐ శివలింగం, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ, ఎంఐఎం ప్రెసిడెంట్ నిజామోద్దిన్, బీజేపి నాయకులు జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంఏ.హకీం, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో గోల్‌మాల్‌పై విచారణ

సంగారెడ్డి టౌన్ : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీలో జరిగిన అక్రమాలపై పశు సంవర్ధక శాఖ అధికారులు బుధవారం విచారణ నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో ఈ విచారణను చేపట్టారు. కొండాపూర్ మండలం మారేపల్లిలో పలువురికి పంపిణీ చేసిన గొర్రెల పంపిణీలో జరిగిన అక్రమాలపై మార్చి 31న 'ఆంధ్రజ్యోతి' లో 'గొర్రెల పంపిణీలో గోల్‌మాల్' అనే శీర్షికతో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపై స్పందించిన పశుసంవర్ధక శాఖ కమిషనర్ మారేపల్లిలో జరిగిన అక్రమాలపై రంగారెడ్డి జిల్లా పశుసంవర్దక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కేవీఎల్ నర్సింహరావును విచారణాధికారిగా నియమించింది. ఈ మేరకు సంగారెడ్డిలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో విచారణ చేపట్టారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని విచారణాధికారి కేవిఎల్ నర్సింహరావు తెలిపారు.

9న లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భవానీ

సంగారెడ్డి అర్బన్ : జాతీయ న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.భవానీ తెలిపారు. సంగారెడ్డిలోని స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఇన్సూరెన్స్ కేసులు కూడా రాజీ కుదుర్చాలని సూచించారు. ఈ సమావేశంలో కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల కోసం రిలే నిరాహార దీక్ష

- సెప్టెంబర్ 10 నుంచి 20 వరకు చేపడతాం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు సాధించే శక్తి లేదు
- 2019లో అధికారంలోకి వస్తే తీసుకువస్తా
- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నట్టు మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహం ఎదుట అధికారులు అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా సెప్టెంబర్ 10 నుంచి 20వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ దీక్షకు అన్ని కుల సంఘాలు, డాక్టర్లు, న్యాయవాదులు, వర్తకవ్యాపారులు, విద్యార్థుల మద్దతు కూడగడతామని చెప్పారు. సంగారెడ్డికి మెడికల్ కళాశాల రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అంతేకాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. స్థానికంగా మెడికల్ కళాశాల లేకపోవడంతో మధ్యతరగతికి చెందిన ప్రజలు హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పించి ప్రజామద్దతు కూడగట్టి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు మెడికల్ కళాశాల సాధించే శక్తి లేదని విమర్శించారు. ధైర్యంగా ప్రశ్నించి సాధించుకునే దమ్ము ఎమ్మెల్యేకు లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని విమర్శించారు. 2019లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, సంగారెడ్డికి మెడికల్ కళాశాల తెస్తానని స్పష్టం చేశారు.

కలెక్టర్‌కు వినతుల వెల్లువ


కలెక్టర్ మాణిక్కరాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం

నారాయణఖేడ్ : జిల్లా కలెక్టర్ మాణిక్‌రాజ్ కన్నన్‌కు బుధవారం నారాయణఖేడ్‌లో వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రం అందజేశారు. స్థానిక బ్రాహ్మణ సంఘం సభ్యులు వినోద్‌పాటిల్, శ్రీనివాస్‌రావు, కిషన్‌రావు, మోహన్ జ్యోషి తదితరులు సంగారెడ్డిలో ఆత్మహత్మకు పాల్పడిన బ్రాహ్మణుడి కుటుంబానికి న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు. స్వాతంత్ర్య సమరయోధుడి కుటుంబానికి చెందిన వెంకటచలపతిరావు కుటుంబానికి సంబంధించిన భూమి రికార్డును పహాణీ నుంచి తొలగించడంతో మనస్థాపానికి గురై ఆయన ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. నల్లవాగు ప్రాజెక్టు నుంచి గోదావరిలోకి వృథాగా పోతున్న నీటిని సాగుకు అందించేందుకు ప్రత్యేకంగా ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని కల్హేర్ మాజీ ఎంపీపీ మల్లేశం, తదితరులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కాళేశ్వరం సబ్ కెనాల్ ద్వారా నాగ్‌ధర్ గ్రామానికి కూడా సాగునీరు ఇవ్వాలని ఆ గ్రామ సర్పంచ్ సరస్వతి వెంకటేశం వినతి పత్రం అందజేశారు.



హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణమండపంలో అశోక్‌లేలాండ్ కంపెనీ నిర్వహించిన ఉత్తమ మెకానిక్ అవార్డు ప్రదానోత్సవంలో అవార్డులందుకున్న జహీరాబాద్ ఆర్టీసీ డిపో మెకానిక్‌లు

ఈ-పాస్ కావడం లేదు

- పనిచేయని ఈ-పాస్ యంత్రాలు
- రేషన్ సరుకుల కోసం కార్డుదారుల ఎదురుచూపులు

జహీరాబాద్: ప్రతి నెలా సకాలంలో రేషన్ సరుకులు అందుతున్నప్పటికీ ఈ నెలలో మాత్రం ఈ-పాస్ విధానం అమలుతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. దీంతో సరుకుల పంపిణీలో తీవ్ర జాప్యం నెలకొన్నది. రేషన్ సరుకులను ఈ-పాస్ విధానంతో బయోమెట్రిక్ ఆధారంగా పంపిణీకి తీసుకుంటున్న చర్యలు పూర్తిస్థాయిలో ఫలితాన్నివడం లేదు. జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లో 208 రేషన్ దుకాణాలకు 93,674 రేషన్‌కార్డులు ఉన్నాయి. సుమారు 2015 టన్నుల బియ్యం ప్రతి నెలా సరఫరా అవుతుంది. రేషన్ సరుకుల కోసం ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు చౌకధరల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యంత్రాలు మొరాయిస్తున్నాయి. యంత్రాలకు సిగ్నల్స్ అందకపోవడంతో కార్డుదారుల ఒత్తిడిని తట్టుకోలేక డీలర్లు తలలు బాధుకుంటున్నారు. సకాలంలో సరుకులను ఇవ్వకపోవడంతో ప్రజలు డీలర్లపై, ఇటు అధికారులపై, అసహనం వ్యక్తం చేస్తున్నారు.


యంత్రం పని చేయకపోవడంతో తహసీల్దార్ కార్యాలయానికి తెచ్చిన మహిళా డీలర్

ఇబ్బంది పెడుతున్న యంత్రాలు

కొంతమంది వేలిముద్రలు యంత్రాలపై సరిపోకపోవడంతో లబ్ధిదారులకు సరుకులు అందడం లేదు. గ్రామాల్లో సిగ్నల్స్ అందక రేషన్ సరుకులను వేగంగా పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. అధికారులు కూడా ప్రత్యామ్నాయ మార్గాలు లేవని యంత్రం ఎప్పుడు పని చేస్తే అప్పుడే సరుకులు తీసుకెళ్లాలని చెబుతున్నారు. వినాయకచవితి, బక్రీద్ పర్వదినాలు వస్తుండడంతో బియ్యం అందక పేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు అరకొరగానే అందజేస్తున్నారని, ముఖ్యంగా బియ్యం కోసమే తాము ఎదురు చూస్తుంటామని పలువురు లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ఇచ్చే బియ్యం కూడా సరైన సమయానికి ఇవ్వడంలేదని బయట ఎక్కువ ధరకు కొనుక్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. బయోమెట్రిక్ యంత్రాలు మోరాయించడం, డీలర్లపై లబ్ధిదారుల ఒత్తిడి ఫలితంగా జహీరాబాద్ మండలంలోని చున్నంబట్టి తండాకు చెందిన ఓ మహిళ డీలర్ ఆ యంత్రాన్ని తీసుకుని మండల కార్యాలయానికి వచ్చి సమస్యను అధికారుల దృష్టికి తెచ్చింది.


సరుకులు ఇవ్వడం లేదంటూ తహసీల్దార్ కార్యాలయ అధికారికి విన్నవిస్తున్న లబ్ధిదారులు

ఇప్పటి వరకు 40 శాతం పంపిణి


ఇప్పటి వరకు 40 శాతం సరుకుల పంపిణి చేశాం. మిగతా సరుకులను కూడా త్వరలోనే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సాంకేతిక లోపాల కారణంగా జరుగుతున్న జాప్యాన్ని నివారిస్తాం. లబ్ధిదారులకు పాత విధానంలో సరుకులు ఇచ్చేందుకు అవకాశం లేదు. అలవాటుపడితే లబ్దిదారులకు ఇది ఒక సమస్యగా ఉండబోదు.

-తహసీల్దార్ గీత

బియ్యం అందక అవస్థ పడుతున్నాం


ఈ నెల బియ్యం అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. పండగ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రూపాయికి కిలో బియ్యం నెలలో కొన్ని రోజులకు సరిపోవడంతో మిగతా ఖర్చులకు ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం బియ్యం బయట కొంటే ఉన్న డబ్బు పూర్తిగా బియ్యంకే సరిపోతాయి.

-మణెమ్మ, ఝరాసంగం

'ఎంఐఎం'కు భయపడి విమోచనంపై వెనుకడుగు !

- పండుగలనూ రాజకీయం చేస్తున్న సీఎం కేసీఆర్
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

జోగిపేట : ఎంఐఎం పార్టీకి భయపడే, కేసీఆర్ తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి విమర్శించారు. బుధవారం జోగిపేటకు విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమ సమయంలో విమోచన దినాన్ని నిర్వహించడం లేదని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ ప్రస్తుతం టీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నా ఎందుకు విమోచనంపై నోరెత్తడం లేదని ప్రశ్నించారు. టీఆర్‌ఎస్ నాయకులు దద్దమ్మలా అని విమర్శించారు. సెప్టెంబర్ 17నాడు బీజేపీ ఆధ్వర్యంలో బూత్‌స్థాయిల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తామన్నారు. అదే రోజు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాన వక్తగా హైదరాబాద్‌లో మహాసభను నిర్వహిస్తామన్నారు. గులాబీ పార్టీ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రతి పండుగను రాజకీయ చేస్తూ ఆఖరుకు బతుకమ్మను వదలడం లేదన్నారు. తన కూతురు హైదరాబాద్‌లో బతుకమ్మను ఎత్తుకున్నప్పటి నుంచే పండుగ ప్రారంభమైనట్టు కేసీఆర్ భ్రమపడుతున్నారని ఇది సరికాదన్నారు. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపిన ఎంఐఎంతో అంటకాగుతున్న టీఆర్‌ఎస్, ముస్లింలను అనవసరంగా భ్రమలకు గురిచేసున్నదన్నారు. ఎంఐఎం అంటే ముస్లింల పార్టీ అనే భ్రమల్లోంచి వారు బయటకు రావాలన్నారు. బీజేపీ ముస్లింల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. తాజాగా ట్రిపుల్ తలాక్ విషయంలో ప్రధాని మోదీ చూపిన చొరవ సుప్రీం కోర్టు జోక్యం దాకా వెళ్లిందన్నారు. నిజాం పాలనలోని నిరంకుశత్వాన్ని, రజాకార అకృత్యాలను, కవి, జర్నలిస్టు షోయబుల్లాఖాన్‌ను రజకార్లు చంపే గత చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడం తన గొప్పేనని టీఆర్‌ఎస్ డబ్బా కొట్టుకుంటున్నాయని ఆరోపించారు. తాను అధికారంలోకి వచ్చిన మొదట్లోనే వ్యవసాయనికి 24 గంటల పాటు కరెంటు ఇస్తామని మోదీ చెప్పారని, అందులో భాగంగానే తెలంగాణతోపాటు, చత్తీస్‌ఘడ్‌లోనూ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రభాకర్ గౌడ్, జిల్లా విస్తారక్ శివ కుమార్, జహీరా బాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ అనంత రావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట నర్సింహా రెడ్డి, అందోలు నియోజకవర్గ కన్వీనర్ జే. ప్రభాత్ కుమార్, పట్టణాధ్యక్షుడు వై.సతీష్, మాజీ అధ్యక్షుడు జగన్నాథం, వట్‌పల్లి మండలశాఖాధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రారం మాణయ్య, ఓబీసీ సెల్ పట్టణాధ్యక్షుడు రాజేశ్వరప్ప, కార్యదర్శి మోదిని వెంకటేశం, దళితమోర్చా జిల్లా కార్యదర్శి రవీంద్ర, బీజేపీ నాయకులు చంద్రశేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.


జోగిపేటలో మాట్లాడుతున్న బుచ్చిరెడ్డి

మభ్యపెట్టడానికే ప్రజాభిప్రాయ సేకరణ

నారాయణఖేడ్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టడానికే కాళేశ్వరం సబ్ కెనాల్ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు కాసాల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నారాయణఖేడ్‌లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్‌కు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న మంజీర నుంచి నీరు అందించకుండా 1500 కిలోమీటర్ల నుంచి నీటిని ఏ విధంగా అందిస్తారన్నారు. రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు గతంలో అనేకసార్లు సింగూరు జలాలు జిల్లాకే దక్కాలని చెప్పి, ప్రస్తుతం పట్టించుకోవడం లేదన్నారు. నారింజ నీరు కర్ణాటకకు పోతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంత్‌రావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.వెంకటేశం, వెంకట నరసింహారెడ్డి, ఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ సాయిరాం, నాయకులు క్రిష్ణ, సిద్ధయ్యస్వామి, కాశీనాథ్, సుదీర్, నగేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

టీశాట్ ఛానల్‌ను ప్రారంభించిన జేసీ

సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టీశాట్ ఛానల్‌ను బుధవారం జేసీ, గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి అధికారి వాసం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీశాట్, ఏపీశాట్ మొత్తం నాలుగు ఛానళ్ల ద్వారా విద్యకు, టీఎస్‌పీఎస్‌కి సంబంధించిన విషయాలు వీక్షించే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. విద్యార్థులు, పాఠకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వసుందర, సిబ్బంది మధన్ మోహన్, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


టీశాట్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్‌ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — లై

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — జయ జానకి నాయక
మహేశ్వరి — నేనే రాజు నేనే మంత్రి

బొల్లారం
జ్యోతి — లై

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — నేనేరాజు నేనే మంత్రి
సితార — లై

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — జయ జానకి నాయక

'తలాక్ రద్దుతో మహిళలకు ఊరట'

రామచంద్రాపురం: పురుష అహంకారానికి గురౌతున్న ముస్లిం మహిళలకు సుప్రీం కోర్టు తలాక్ చెల్లదంటూ ఇచ్చిన సంచలన తీర్పు ఆనందాన్ని నింపిందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గోదావరి అంజిరెడ్డి అన్నారు. ముస్లిం మహిళలకు న్యాయం చేకూరే విధంగా నరేంద్రమోదీ ప్రభుత్వం సహకరించడంపై దేశంలోని ముస్లిం మహిళలు హర్షం వ్యక్తం చేశారని గోదావరి పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను ముస్లిం మహిళలతో కలిసి గోదావరి శుభాకాంక్షలు తెలిపారు.

తలాక్‌ను ఆపివేయడం పై హర్షం

గుమ్మడిదల: సుప్రీం కోర్టు తలాక్‌ను ఆపివేస్తూ తీర్పు ఇవ్వడం పై హర్షం తెలుపుతున్నట్లు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు పేర్కొన్నారు. బుధవారం గుమ్మడిదల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తలాక్ అనే పదంతో మైనార్టీ మహిళల జీవితాల్లో చీకటి అలుముకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపల్లి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.వీరారెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు రమేశ్, మాజీ ఎంపీటీసీ పొన్నాల విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి పాల్గొన్నారు.

'అందోలు' బీజేపీ కన్వీనర్‌గా ప్రభాత్ జైస్వాల్

జోగిపేట: బీజేపీ అందోలు నియోజకవర్గ కన్వీనర్‌గా స్థానిక సీనియర్ నాయకుడు ప్రభాత్ కుమార్ జైస్వాల్ నియమితులయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి బుధవారం జోగిపేటలో ప్రభాత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీలో సీనియర్ నాయకుడైన ప్రభాత్ ఇప్పటి వరకూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. నమ్మకంతో తనను ఈ పదవిలో నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రభాకర్ గౌడ్‌కు ప్రభాత్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడేందుకు, అందరి సహకారంతో తన శక్తి మేరకు కృషి చేస్తానని ప్రభాత్ కుమార్ తెలిపారు.

పీఆర్టీయూ అధ్యక్షుడిగా ఏ. మాణయ్య


మాణయ్య, నరోత్తం

జోగిపేట: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) అందోలు మండల శాఖాధ్యక్షుడిగా జోగిపేటకు చెందిన ఏ.మాణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జోగిపేటలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడు మాణయ్యతోపాటు కార్యవర్గం అంతా కూడా ఏకగ్రీవంగానే ఎన్నుకోబడింది. కాగా అందోలు బాలురోన్నత పాఠశాలలో భాషోపాధ్యాయకుడిగా పనిచేస్తున్న మాణయ్య ఈ పదవికి ఎన్నికవడం వరుసగా ఇది పన్నెండో సారి కావడం గమనార్హం. ప్రధాన కార్యదర్శిగా సయ్యు నరోత్తం, అసోసియేట్ అధ్యక్షులుగా రాజమల్లు, రామానుజం, కార్యదర్శులుగా పటాలె సుభాష్, ముజీబ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా శకుంతల, కార్యదర్శిగా అమృత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గ్రామకంఠం స్థలం అమ్మడంపై ఆందోళన

గుమ్మడిదల: మంగంపేటలో గ్రామకంఠం స్థలాన్ని అక్రమంగా అమ్ము కొని సర్పంచ్ అన్యాయానికి పాల్పడ్డాడని సర్పంచ్ తీరును నిరసిస్తూ మాజీ సర్పంచ్ జయం ఆధ్వర్యంలో గ్రామస్థులు దీక్ష చేపట్టారు. గ్రామ పంచాయతీ తీర్మాణం, ప్రజాభిప్రాయం లేకుండా గ్రామకంఠం భూమిని ఇతరులకు అమ్మి అన్యాయానికి పాల్పడ్డాడన్నారు. ఈ విషయమై డీపీవో, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీంతో జిన్నారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ గ్రామానికి చేరుకొని గ్రామకంఠంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఆపి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేసిన ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

వట్‌పల్లి: వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్ రికార్డు సెక్షన్, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామాలకుగాను 10 గ్రామాలను ఎర్రర్ ఫ్రీ ఎంపిక గ్రామాలుగా గుర్తించామన్నారు. మరో 5 గ్రామాలు ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటుమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రాజు, సీనియర్ ఆసిస్టెంట్ అనిల్, కంప్యూటర్ ఆపరేటర్ శంకర్, వీఆర్‌వోలు శివరామకృష్ణ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు 38 దరఖాస్తులు

హత్నూర: గుండ్లమాచునూర్ గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు స్వీకరించగా, 38 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ప్రభావతి తెలిపారు. నాల్గు గ్రామాలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరి కాగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

'బీరంగూడా, కిష్టారెడ్డిపేట రోడ్డును వెడల్పు చేయాలి'

• బీజేపీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

పటాన్‌చెరు: నియోజకవర్గంలో అత్యంత రద్దీగా ఉండే బీరంగూడా, కిష్టారెడ్డిపేట ప్రధాన రోడ్డు వెడల్పుపై ప్రభుత్వం తాత్సారం చేయడంతో లక్షలాది మంది ప్రయాణికులు నిత్యం ప్రత్యక్ష నరకం చవిచూస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.అంజిరెడ్డి విమర్శించారు. బీరంగూడా రోడ్డును 150ఫీట్ల రేడియల్ రోడ్డుగా వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బీరంగూడా కమాన్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర సాయికాలనీ, సాయిభగవాన్‌కాలనీ, జయలక్ష్మి, బీరంగూడా, రాఘవేంద్రకాలనీ మీదుగా కిష్టారెడ్డిపేటకు చేరుకుంది. సుమారు ఆరు కిలోమీటర్ల మేర కొనసాగిన ఈ భారీ పాదయాత్రకు మధ్యలో ఆయా కాలనీల వాసులు, సంక్షేమ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఇండ్లకు వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ బడాబాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేకూర్చేలా రింగ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ కొల్లూరులో రేడియల్ రోడ్డును ఆఘమేఘాల మీద వేస్తున్న ప్రభుత్వ పెద్దలకు సామాన్యులు నివసించే బీరంగూడా రోడ్డు కనిపించడం లేదా అని విమర్శించారు. జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల పరిధిలోనే అనేక గ్రామాల ప్రజలు నిత్యం ఇదే రోడ్డుపై రాకపోకలు సాగిస్తారన్నారు. బీరంగూడా కమాన్ నుంచి ఆయా కాలనీలకు ఐదు కిలోమీటర్లు ప్రయాణం చేసేందుకు అరగంట పడుతోందన్నారు. తక్షణం రోడ్డును 150ఫీట్ల రేడియల్ రోడ్డుగా రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ గిరికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళామోర్చా కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి, తెలంగాణ విమోచన ఉత్సవాల కమిటీ సంయుక్త కార్యదర్శి ఆదెల్లిరవీందర్, నాయకులు రాజేందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, కల్లునర్సింలుగౌడ్, ప్రభాకర్ గుప్త, ఈర్లరాజు, నర్సింగ్ రావు, గంగురమేష్, పుణ్యవతి, సుజాత, ప్రేమగౌడ్, మన్నెరాజు, సహదేవ్, మన్నెరవీందర్, పటేల్‌సుధాకర్, రాజశేఖర్‌రెడ్డి, అంతంగౌడ్, గోవింద్‌రాజు, పెద్దిరాజు, రాంచందర్, కుమార్, ఆకులసాయి, శ్రావన్, మురళి, శివయాదవ్, ఆనంద్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.


పాదయాత్రను నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, సి.అంజిరెడ్డి

పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

• ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం: పార్టీలకతీతంగా పటాన్‌చెరు నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని మెదక్ ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తెల్లాపూర్ గ్రామంలో రూ.3.15 కోట్లతో నిర్మిస్తున్న నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డితో కలిసి వారు శంకుస్థాపన చేశారు. తెల్లాపూర్, ఇందిరానగర్‌లో ఒకటి చొప్పున, భెల్ ఎంఐజీ కాలనీలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బి.పుష్పనగేష్‌యాదవ్, పీఏసీ ఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములుగౌడ్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు నిర్మలమోహన్‌రెడ్డి, మాధురిప్రభాకర్‌యాదవ్, యాదగిరి, ఉపసర్పంచ్ రాగం దేవేందర్‌యాదవ్, వార్డు సభ్యులు జి.కల్పనసాగర్, శ్రీపాల్‌రెడ్డి, బాబ్జీ, నిర్మల ఎల్లోర, పావని, సుమతి, మంజుల, తూర్పు శ్రీను, సంధ్యారాణి, శ్రావణిరాజు, అర్చన యాదిలాల్, ఎంఐజీ సొసైటీ అధ్యక్షుడు పి.బాలయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు జి.సాగర్, ఇంద్రారెడ్డి, అంజిరెడ్డి, వడ్డె నర్సింహులు, కోటె రాజు, గట్టుపల్లి విష్ణు పాల్గొన్నారు.


వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, సర్పంచ్

వినాయక నిమజ్జనాలకు ప్రత్యేక ఏర్పాట్లు

పటాన్‌చెరు: పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు జీహెచ్‌ఎంసీ తరపున చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు మార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వినాయక మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్‌ఎంసీ తరపున సాకీ చెరువు వద్ద ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా వినాయకులను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను కోరామన్నారు.

'పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి'

జోగిపేట: వినాయకచవితి, బక్రీద్ పండుగలను అందోలు మండలంలోని అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని జోగిపేట సీఐ వెంకటయ్య సూచించారు. బుధవారం స్థానిక శ్రీరామా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రెండు పండుగలూ ఒకేసారి వస్తున్నందున, అన్ని వర్గాల ప్రజలూ సంయమనంతో వ్యవహరించాలన్నారు. వినాయక మండపాల్లో రాత్రి వేళల్లో తప్పనిసరిగా నిర్వాహకులెవరైనా నిద్రించాలని, బీట్ కానిస్టేబుళ్ళు వచ్చినప్పుడు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎస్ఐ పరమేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖాధ్యక్షుడు శివరాజ్, పట్టణాధ్యక్షుడు గుర్రం సత్తయ్య, నియోజకవర్గ ఆత్మ గౌరవ వేదిక నాయకుడు డాకూరి శంకర్, మాజీ వార్డు సభ్యుడు గోహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ అర్పత్ మొహిమొద్దీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గుమ్మడిదల సీఐ వెంకటేశ్

11 రోజుల్లో నిమజ్జనం చేయాలి

గుమ్మడిదల: 11రోజుల్లో వినాయకుడి నిమజ్జన కార్యక్రమాలు ముగించుకోవాలని సీఐ వెంకటేశ్ పేర్కొన్నారు. బుధవారం గుమ్మడిదలలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా ఎస్ఐ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు హాజరయ్యారు. సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గటాటి భద్రప్ప పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

వట్‌పల్లి: నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వట్‌పల్లి ఎస్ఐ గణేష్ అన్నారు. బుధవారం వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు వీరన్న, ఈశ్వరప్ప, రుక్మిణిబాయి, ఎంపీటీసీలు నాగరాణి బస్వరాజ్, శివాజీరావు, అప్పారావు, విఠల్, కోఆప్షన్ సభ్యుడు కుత్బోద్దీన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామచంద్రాపురం: జీహెచ్‌ఎంసీ పరిధిలోని రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని రామచంద్రాపురం, అశోక్‌నగర్‌లో గురువారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ తెలిపారు.

క్రీడలు ప్రారంభం

వట్‌పల్లి: మర్వెల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడపోటీలు నిర్వహించారు. బుధవారం దేవునూర్, పోతుబోగుడ, ఖాధిరాబాద్, మార్వెల్లి పాఠశాలల్లో 150మంది విద్యార్థులకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో 95 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, క్రిష్ణ, రమేశ్, అరుణ, మహేశ్, కనకరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా ఆరుట్ల దోబీఘాట్

- నోరు తెరిచిన బోరుబావి
- చెరువు గట్టుపైనే బట్టలుతుకుతున్న రజకులు
- నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం

కంది: రజకుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు నిర్వీర్యమవుతున్నాయి. నిధులు వెచ్చించి దోబీఘాట్‌ల నిర్మాణాలు చేపడుతున్న వసతులలేమి కారణంగా రజకులు చెరువు గట్లపై ఆధారపడి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. మండలంలోని ఆరుట్ల గ్రామ శివారులో 5లక్షల రూపాయిలతో నిర్మించిన దోబీఘాట్ నిరుపయోగంగా పడి ఉన్నది. ఇక్కడి రజకుల కుల వృత్తిని పరిరక్షించేందుకు చాకిరేవు వద్ద పంచాయతీరాజ్ అధికారులు బట్టలు ఉతికేందుకు అనువుగా ఉండేందుకు ప్లాట్‌ఫారం, బట్టల నిల్వకోసం ఒక గది, మరుగుదొడ్లు, బోరుబావిని ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించారు. బోరుబావికి మోటారు బిగించకపోవడంతో నీటి సౌకర్యం లేక దోబీఘాట్ నిరుపయోగంగా మారింది. చాకి రేవు వద్ద నీటి సౌకర్యం కల్పించాలని రజకులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం కనిపించలేదు. దాంతో చేసేదేమీ లేక చెరువు గట్టుపై బట్టలు ఉతకడం మొదలు పెట్టారు. చెరువు గట్టుపై బట్టలుతకడం ప్రమాదమని తెలిసినా వారికి తప్పడం లేదు. చాకిరేవు వద్ద పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తే తప్పితే తమ సమస్యలు పరిష్కారం కావనే ఆవేదనలో రజకులున్నారు. ప్రణాళిక ప్రకారంగా నిర్మాణాలు చేపట్టినా నీటి వినియోగం లేక బట్టలు ఎలా ఉతకాలని ప్రశ్నిస్తున్నారు. చెరువు గట్టుపై బట్టలు ఉతుకుతుండగా కాల జారి చెరువులో పడి చనిపోయినా సందర్భాలున్నాయని గుర్తు చేస్తూ రజకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాధనం వృథా

ఐదు లక్షల రూపాయలతో చాకిరేవు నిర్మాణాలు చేపట్టి నిరుపయోగంగా చేసి ప్రజాధనాన్ని వృథా చేశారు. ఈ నిధులతోనే బోరు మోటారు తీసుకువచ్చి ఇతర అవసరానికి వాడుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే బోరు బావికి మూత బిగించకుండా యథావిధిగా విడిచిపెట్టారు. ప్రస్తుతం తెరిచి ఉన్న బోరుబావుల్లో చిన్నారులు పడి చని పోతున్నా సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. బోరు బావులను మూసి వేయపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఓ వైపు చెబుతుండగా అలాగే వదిలేయడం అధికారుల పని తీరుకు అద్దం పడుతుంది. బోరుబావి చుట్టూ కూడా మట్టి తొలగిపోయి ప్రమాదంగా మారింది. ఇప్పటికైన అధికారులు బోరుబావిని సక్రమంగా చేసి మోటార్‌ను బిగించి దోబీఘాట్‌లో బట్టలుతికేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని రజకులు కోరుతున్నారు.



నీటి కొరతతో నిరుపయోగంగా ఉన్న దోబీఘాట్



నోరు తెరుచుకుని ప్రమాదకరంగా ఉన్న బోరుబావి

బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



బాధితురాలికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్: జిన్నారం మండలం కిష్టాయిపల్లికి చెందిన ఓ బాధితురాలికి శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ ద్వారా విడుదలైన బీమాకు సంబంధించిన చెక్కును బుధవారం సంగారెడ్డిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అందజేశారు. కిష్టాయిపల్లికి చెందిన కె.నాగేశ్ అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీలో రూ.10వేల ప్రీమియంతో జీవిత బీమాను చెల్లించారు. ఇటీవల నాగేశ్ ప్రమాదవశాత్తు మరణించడంతో అతని భార్య లలితకు సంస్థ నుంచి విడుదలైన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిల్వేరి ప్రభాకర్, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆరుట్ల రాంరెడ్డి, శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'వరదాచార్యుల స్ఫూర్తితో ధర్మ రక్షణ'



వరదాచార్యులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, నాయకులు

సదాశివ పేట: ప్రముఖ ఆర్ఎస్ఎస్ నాయకులు నెమలికొండ వరదాచార్యులు అందించిన స్ఫూర్తితో హిందూ ధర్మ రక్షణలో ముందుంటున్నామని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పట్లోళ్ల మురళీధర్ రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ గృహంలో వరదాచార్య 5వ వర్ధంతి సభను వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్‌రెడ్డి, జిల్లా సంఘచాలక్ రామక్రిష్ణ మాట్లాడుతూ వరదాచార్యులు అందించిన స్ఫూర్తితో తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో ధైర్యం, శౌర్యంతో నాలాంటి కార్యకర్తలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వర్ధంతి సభలో డాక్టర్ జెమ్యా, క్రిష్ణయ్య, నెమలికొండ హరిష్‌కుమార్, నాయకులు కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, ఓదెల మాణిక్‌రావు, శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'బోగ్‌బండార్'

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని గణేశ్ నగర్ భవాని మాత సేవాలాల్ మహరాజ్ మందిరంలో బుధవారం శ్రావణ మాస ముగింపు సందర్భంగా బోగ్‌బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బోగ్‌బండార్‌లో కంది, పుల్కల్ మండలాల తండాల భజన మండలి సభ్యులు పాల్గొని భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు లక్ష్మీచందర్, సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, ఫూల్‌సింగ్‌నాయక్, భజన మండలి నిర్వహకులు గోపాల్, జగన్, దేవీసింత్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడలు

కంది: 63వ పాఠశాల స్థాయి క్రీడ పోటీలు మండలంలో కొనసాగుతున్నాయి. బాలికలు, బాలుర విభాగాల్లో జరుగుతున్న ఈ పోటీలకు గ్రామాల వారిగా విశేష స్పందన లభిస్తున్నది. ఇంద్రకరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17లలో జరిగిన బాలికల పోటీలు ముగిశాయి. గురువారం బాలుర విభాగం క్రీడలు మొదలు కానున్నాయి. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లాస్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్ పోటీలకు పంపిస్తారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యతను వెలికితీసి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ఉద్దేశమని మండల విద్యాధికారి వెంకట్ నర్సింలు తెలిపారు.

విజ్ఞాన కేంద్రంలో సందడి

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డిలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఆధునీకరించిన జిల్లా విజ్ఞాన కేంద్రంలో బుధవారం విద్యార్థులు సందడి చేశారు. మొదటి రోజు పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులతో విజ్ఞాన ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ విజ్ఞాన ప్రయోగాలు నిజ జీవితంలో ఉపయోగపడుతాయన్నారు. ఇకపై రోజూ రోజుకో స్కూల్ చొప్పున విద్యార్థులకు ఈ కేంద్రంలో విజ్ఞాన ప్రయోగాలపై మెలుకవలు నేర్పనున్నట్టు ఆయన తెలిపారు.

ఐఎన్‌టీయూసీతోనే సమస్యలు పరిష్కారం

- సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్

సంగారెడ్డి రూరల్: కార్మికుల సమస్యలు ఐఎన్‌టీయూసీతోనే పరిష్కారమవుతాయని సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ అన్నారు. సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో యూనియన్ ఎన్నికల సందర్భంగా బుదవారం కార్యాలయం నుంచి సంగారెడ్డి చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించాలంటే కార్మికులు ఐఎన్‌టీయూసీ 327 చక్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మంచి మెజార్టీతో గెలిపించి కార్మిక సంక్షేమానికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ ట్రాన్స్‌కోలో వచ్చే నెల సెప్టెంబర్ 8న యూనియన్ ఎన్నికలు ఉన్నాయని, ఈ ఎన్నికల్లో ఇతర యూనియన్ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగకుండా కార్మికుల పక్షాన నిలిచి పోరాడే ఐఎన్‌టీయూసీ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెని అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అశోక్‌వర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి భూపాల్‌రెడ్డి, నాయకులు మల్లేశం, గోవింద్‌రావు, చంద్రశేఖర్, ఈశ్వరప్ప, ఎంఏ. నబి, శ్రీనివాస్‌రావు, శ్రీదేవి, మంజుల పాల్గొన్నారు.

చెత్త డంపింగ్‌ను అడ్డుకున్న స్థానికులు

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శాశ్వత డంపింగ్ యార్డు ఏర్పాటు సమస్య పరిష్కారం కాకపోవడంతో పట్టణంలో చెత్త సేకరణ నిలిచిపోయింది. పట్టణంలోని ఎంఆర్ఎఫ్ కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును కంది మండలం చెర్యాలకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ డంపింగ్ యార్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు పట్టణంలోని బాబానగర్ శివారులో ఉన్న ఓ పాడుబడిన బావిలో చెత్తను డంప్ చేయాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు గత నెల రోజులుగా ఆ బావిలోనే చెత్తను పారబోస్తున్నారు. ఆ బావి చెత్తతో నిండుకుని దుర్గంధం వెదజల్లడంతో బాబా నగర్ వాసులు చెత్త డంపింగ్‌ను అడ్డుకున్నారు. దాంతో పట్టణంలో సేకరించిన చెత్తతో నిండుకున్న వాహనాలను సిబ్బంది మున్సిపల్ కార్యాలయం ఎదుట నిలిపివేశారు.

డంప్‌యార్డుని తొలగించండి

సంగారెడ్డి రూరల్: చెత్త డంప్‌యార్డుని తొలగించాలని పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం సమీపంలో గల ఎంఎఆర్ఎఫ్ కాలనీవాసులు బుధవారం ఆందోళన చేశారు. తమ కాలనీలో చెత్త డంప్ యార్డుని ఏర్పాటు చేయడం వల్ల పందులు, కుక్కలు తిరుగుతూ తమ పిల్లలను గాయపరుస్తున్నాయని, రాత్రివేళల్లో ఇండ్లకు వెళ్లేందుకు జంకుతున్నామని అంటున్నారు. చెత్తను ఇక్కడ వేయడం వల్ల విపరీతమైన దుర్గంధం వెదజల్లుతున్నదని, తమ పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. వెంటనే ఇక్కడి నుంచి చెత్త డంప్ యార్డుని తొలగించాలన్నారు

'కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం'

సంగారెడ్డి రూరల్: ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు పూర్తయినా కార్మికుల సమస్యలు పరిష్కంచకుండా వారి సంక్షేమాన్ని విస్మరించిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బీరం మల్లేశం, జి.సాయిలు విమర్శించారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో బుధవారం సీఐటీయూ క్లస్టర్ కార్మికులు సమస్యలపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాలపరిమితి ముగిసిన 52 రంగాల జీవోలను సవరించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గురువారం కేకే భవన్‌లో నిర్వహించే జిల్లా సదస్సులో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సాయిలు, బాల్‌రెడ్డి, ప్రసన్న, శ్రీధర్ గౌడ్, శ్రావణ్‌రెడ్డి, వెంకటరమణ, లక్ష్మారెడ్డి, నర్సింలు, విజయ్, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయకుల పంపిణి

సంగారెడ్డి టౌన్: విషపూరిత రసాయనాలు, రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బ తింటుందన్న ఉద్దేశ్యంతో సంగారెడ్డిలో సహజసిద్దమైన మట్టి గణపతులను ఈనెల 24న ఎమ్మెల్యే ప్రభాకర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, కమిషనర్ కె.కుమారస్వామి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 11:30గంటలకు పట్టణంలోని మహిళలకు 2 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

సామూహిక సెలవుకు టీపీయూఎస్ మద్దతు

సంగారెడ్డి అర్బన్: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని టీపీయూఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు అశోక్, మహేందర్, మల్లన్న, రవి, కార్యదర్శులు రమేశ్, ఓంకారస్వామి, శ్రీనివాస్, సురేశ్, కార్యదర్శులు బస్వరాజ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు అర్హులకందడం లేదు'

సంగారెడ్డి రూరల్: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు బోయిని ప్రసాద్ విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మి, ఈశ్వరమ్మ, అంబిక, జయప్ప. ఆనంద్, పన్యాల వజీర్‌బేగ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

నారాయణఖేడ్

సంగారెడ్డి ● గురువారం 24 ఆగస్టు 2017

నారాయణఖేడ్ । మనూరు । కంగ్టి । కల్హేర్ । సిర్గాపూర్ । నాగల్‌గిద్ద

ప్రయాణ ప్రాంగణం లేక ప్రజల అవస్థలు



ప్రయాణ ప్రాంగణం లేక దుకాణాల ఎదుట పడిగాపులు

సిర్గాపూర్: మండల కేంద్రమైన సిర్గాపూర్ నందు ప్రయాణ ప్రాంగణం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నూతనంగా మండలం ఏర్పడక ముందు నుంచే సిర్గాపూర్ పెద్ద పంచాయతీ గ్రామానికి 6 తండాలు ఉండడంతో పాటు పోలీస్ స్టేషన్, హైస్కూల్, బ్యాంకు ప్రభుత్వ ఆస్పత్రి వెటర్నరీ డిస్పెన్సరీ, తదితర కార్యాలయాలు ఉన్నాయి. వీటికి తోడు ప్రతి ఆదివారం సంత నిర్వహణ ఉంటుంది. చుట్టూ 20 గ్రామాల ప్రజలు అనునిత్యం వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం మండలంగా ఏర్పడిన సిర్గాపూర్‌లో మండల రెవెన్యు కార్యాలయం, వ్యవసాయాధికారి కార్యాలయం, మీ సేవా సెంటర్, వ్యాపార దుకాణా సముదాయాలు ఏర్పడినాయి. కాగా కేజీబీవీ, రెండు ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. దీంతో ప్రతి రోజు వివిధ గ్రామాలు, తండాల నుండి 500 మంది నుంచి 1,000 మంది వరకు వివిధ పనుల నిమిత్తం వస్తూ పోతు ఉంటారు. 14 పంచాయతీలు, 5 మాదిర గ్రామాలు, 22 తండాలతో ఏర్పడిన మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణం నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రాంగణం లేక రోడ్లపై నిరీక్షణ



ప్రయాణ ప్రాంగణం లేక రోడ్లపై బస్సు కోసం వేచి చూస్తున్నామని గరిడే గాంకు చెందిన సుదర్శన్ తెలిపారు. పాఠశాలలకు, ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణం నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

- సుదర్శన్, గరిడేగాం

సత్యనారాయణ ఆలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు



నారాయణఖేడ్ శివారులోని సత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణ శివారులోని సత్యనారాయణ స్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ పురోహితులు మధుకర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన వెంట ఆత్మ ఛైర్మన్ దిలీప్, రాం మందిర్ ఛైర్మన్ నర్సింలు, ఎంపీటీసీలు రామక్రిష్ణ, ముజమ్మిల్, వెంకటేశం, సత్యపాల్‌రెడ్డి, విఠల్, మారుతీరావు, హన్మంతు, యూసుబ్, ఈవో మిస్కిన్ ఉన్నారు.

రోడ్లపైనే కల్లాలు - అవస్థల్లో వాహనదారులు



తడ్కల్ వద్ద ఆర్ అండ్ బీ రోడ్డుపై కొనసాగుతున్న కల్లాలు

కంగ్టి: ప్రధాన రోడ్లపై రైతులు కల్లాలు వేసి రాసులు చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నారాయణఖేడ్ - కంగ్టి, కంగ్టి - పిట్లం రూట్లో ఆర్అండ్‌బీ రోడ్డుపై అడుగడుగునా పెసర కల్లాలు ఏర్పాటు చేస్తుండడంతో వాహన దారులకు అవస్థలు తప్పడం లేదు. ఒక వైపు డబుల్ రోడ్డు పనులు జరుగుతుండగా మరో వైపు రోడ్డుపై కల్లాలు ఏర్పాటు చేస్తుండడంతో దీని ద్వారా వచ్చే దుమ్మూ ధూళి కళ్లలో పడుతుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై కొనసాగుతున్న కల్లాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జిగా సాయిరాం



నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌గా సాయిరాంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఇచ్చిన నియామకపు పత్రాన్ని అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జిగా నారాయణఖేడ్‌కు చెందిన సాయిరాంను నియమిస్తూ రాష్ట్రఅధ్యక్షుడు లక్ష్మణ్ ఉత్తర్వులుజారీ చేశారు. ఈ మేరకు బుధవారం నారాయణఖేడ్‌లో జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి స్థానిక బీజేపీ నాయకుల మధ్య ఆ ఉత్తర్వులను సాయిరాంకు అందించారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

'పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయండి'

నారాయణఖేడ్: పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలని యూఎస్‌పీసీ ఉపాధ్యక్షుడు కాశీనాథ్ జాదవ్, విఠల్ పేర్కొన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్‌కు వ్యతిరేకిస్తూ బుధవారం యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరారు. అంతకుముందు ఇందుకు సంబంధించిన గోడ పత్రికను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నరేశ్, అశోక్, గోవర్దన్, లావణ్య, పాండురంగారెడ్డి, చాంద్‌పాషా, నర్సింలు, విజయ్‌కుమార్, పంచాక్షరి, యాదగిరి పాల్గొన్నారు. మండల పరిధిలోని చాప్టా(కె) పాఠశాలలో కంట్రిబ్యూటరీ పెన్షన్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

బంగారు భవితకు బాటలు వేసుకోవాలి

● ప్రిన్సిపాల్ అసద్ ఫరూఖ్



ఫ్రెషర్స్ ఉత్సవాల్లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న నృత్యం

కల్హేర్: కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఫ్రెషర్స్ డే ఉత్సవాల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రిన్సిపాల్ అసద్ ఫరూఖ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదవులో భాగంగానే సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని ముఖ్యమైంది విద్యాభ్యాసమేనని అన్నారు. బంగారు భవిష్యత్ కోసం విద్యార్థులు బాటలు వేసుకోవాలని, అది ప్రస్తుతం ఇంటర్ స్థాయి నుంచే ప్రారంభించాలని ప్రిన్సిపాల్ అన్నారు. అనంతరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మన్, వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



బస్సుల కోసం రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్: తమ రూట్లో పాఠశాలల సమయానికి బస్సులు నడపడం లేదంటూ బుధవారం నారాయణఖేడ్‌లో రాయిపల్లి రూట్లోని వివిధ గ్రామాల విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ రూట్లో బస్సులు సక్రమంగా నడపడం లేదన్నారు. నారాయణఖేడ్, జహీరాబాద్ డిపోల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయమై తాము ఇప్పటికే అనేక మార్లు ఆయా డిపోల అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. అందువల్ల ఆందోళన చేయాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఆందోళన చేపట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నరేందర్ అక్కడికి చేరుకోని వారి సమస్య పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

రహదారిపై దిగబడిన లారీ



మాసాన్‌పల్లి వాగు సమీపంలో నిర్మిస్తున్న వంతెన డైవర్షన్ రహదారిలో దిగబడిన లారీ

కల్హేర్: అసలే వర్షాలకు డైవర్షన్‌రోడ్డు కొట్టుకు పోయి రెండు, మూడు రోజులు రాకపోకలు నిలిచి పోయిన కల్హేర్ - మాసాన్‌పల్లి రహదారిపై బుధవారం లారీ దిగబడడంతో మరో సారి రాకపోకలు నిలిచి పోయి పది గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కంకరలోడుతో కల్హేర్ వైపు వస్తున్న లారీ మాసాన్‌పల్లి వాగు వద్ద నిర్మిస్తున్న రహదారి బురదలో దిగబడింది. నాలుగు గంటల పాటు లారీని బయటకు తీయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేక పోవడంతో సాయంత్రం వరకు రాకపోకలు స్థంబించి పోయాయి. దీని ఫలితంగా మాసాన్‌పల్లి, కల్హేర్, మార్డి, క్రిష్ణాపూర్, మహదేవ్‌పల్లి, దేవునిపల్లి, బీబీపేట, ఇందిరానగర్, గ్రామాల ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు కలిగాయి.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి: ఎస్ఐ

కంగ్టి: వినాయక చవితి, బక్రీద్ పండుగలను ప్రజలు శాంతియుతంగా ఆధ్యాత్మిక చింతనతో జరుపుకోవాలని కంగ్టి ఎస్ఐ నానునాయక్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జన జీవనానికి ఆటంకం కలిగించకుండా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం నిఘా ఉండేలా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద పేకాట కొనసాగిస్తే ఊపేక్షించేది లేదన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసే ముందు పోలీసు స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానంద్, సర్పంచ్ పుండ్లిక్‌రావు, సురేందర్‌పాటిల్, అబ్రహం, సంజీవ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తొలగిన ముళ్లపొదలు



తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు తొలగించిన దృశ్యం

కంగ్టి: 'ట్రాన్స్‌ఫార్మర్లు ఇలా పట్టించుకోకుంటే ఎలా' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. మండల పరిధిలోని తడ్కల్‌లో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే రెండు ట్రాన్స్‌పార్మర్లు ఒకే చోట ఉన్నప్పటికీ వాటిచుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు మొలకెత్తడంతో పొంచి ఉన్న ప్రమాదాన్ని తెలుపుతూ 'ఆంధ్రజ్యోతి' వార్త ప్రచురించిన విషయం విధితమే కాగా ఎట్టకేలకూ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

రేషన్ సరుకుల సమస్యలను పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రన్న

ఝరాసంగం: రేషన్ సరుకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు చంద్రన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బలరాంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 28 గ్రామ పంచాయతీల్లో 29రేషన్ చౌకధరల దుకాణాలు ఉన్నాయన్నారు. నూతనంగా రేషన్ దుకాణదారులకు ఈ-పాస్ మిషన్లను ఇవ్వడంతో సిగ్నల్స్ అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ దుకాణాల వద్ద గంటల తరబడి లబ్దిదారులు క్యూలైన్‌లో నిల్చుని రేషన్ సరుకులను తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

కోహీర్: మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలిగించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు. గతంలో చాలా సార్లు విద్యుత్ తీగలను తొలిగించాలని అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటి వరకు అట్టి సమస్యను పరిష్కరించలేదన్నారు. మంగళవారం రాత్రి వీచిన ఈదురగాలులకు విద్యుత్ తీగలు పడిపోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్లపై నుంచి ఉన్న విద్యుత్ తీగలను తొలిగించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

'ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి'

రాయికోడ్: వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాయికోడ్ ఎస్ఐ విశ్వనాథ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు ముందస్తు సమాచారం అందించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ అధికారుల వద్ద డీడీలు చెల్లించి కనెక్షన్లు పొందాలని ఆయన సూచించారు. మండపాల వద్ద రోజు రాత్రి నిర్వాహకులు విధిగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన సూచించారు.

కోహీర్‌లో

కోహీర్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న గణేశ్ విగ్రహాల వద్ద నవరాత్రులు పూర్తయ్యేంత వరకు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సదా నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోహీర్‌లోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో డీజే సౌండ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరగదన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సహకరించి శాంతియుత వాతావరణంలోనే నిమజ్జన వేడుకలు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: వినాయకచవితి, బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని జహీరాబాద్ రూరల్ సీఐ కృష్ణకిశోర్ అన్నారు. బుధవారం న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుభాశ్, ఆయా గ్రామాల మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంగ్వార్ చౌరస్తాలో చెక్‌పోస్ట్ ప్రారంభం

న్యాల్‌కల్: మండలంలోని గంగ్వార్ చౌరస్తా వద్ద బుధవారం జహీరాబాద్ రూరల్ సీఐ కృష్ణకిశోర్ వాహనాల తనిఖీ చెక్‌పోస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడం తో గంగ్వార్ వద్ద చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుభాశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు అందని కంప్యూటర్ విద్య



ఎంపీడీవో కార్యాలయంలోని స్టోర్ రూంలో తుప్పుపట్టిపోతున్న కంప్యూటర్లు

- **మూలనపడ్డ 37కంప్యూటర్లు**
- **వృథా అవుతున్న కేంద్రం నిధులు**

కోహీర్: అల్ప సంఖ్యాక వర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధిపర్చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయిస్తుంది. కేంద్రం నుంచి వచ్చిన బడ్జెట్‌ను వినియోగించడంలో అధికారుల చొరవ లేకపోవడంతో ఆ నిధులన్నీ వృథా అవుతున్నాయి. మైనార్టీలకు విద్య, ఉపాధి, సాంకేతిక విద్య, నైపుణ్యం వంటి అంశాల్లో ప్రత్యేకమైన శిక్షణను అందించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ఎన్నో రకాలుగా కృషి చేస్తుంది. ప్రస్తుతం మైనార్టీలకు సరైన అవకాశాలు లేకపోవడంతో చదువుకు దూరమవుతున్నారు. కేంద్రం విడుదల చేస్తున్న నిధులు సక్రమంగా వినియోగిస్తే మైనార్టీలకు ఎంతో మేలు జరుగుతుంది. అయినప్పటికీ ఎక్కడ కూడా పూర్తిగా నిధుల వినియోగించడం లేదు. ఇందుకు నిదర్శనమే కోహీర్ మండలానికి బహుళ రంగ అభివృద్ధి కార్యక్రమం(ఎంఎస్‌డీపీ) కింద కేంద్ర ప్రభుత్వం 5.50కోట్లను కేటాయించింది. అందులో పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేయాలని, 45లక్షలతో 37కంప్యూటర్లను పంపిణీ చేసింది. కోహీర్, మిగతా రెండు గ్రామాలలో ఈ నిధుల నుంచి అదనపు తరగతి గదులను నిర్మించారు. 45లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన 37 కంప్యూటర్లతో మైనార్టీ నిరుద్యోగులకు శిక్షణను అందించి ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. అయితే అట్టి కంప్యూటర్లు ప్రస్తుతం ఉపయోగించకపోవడంతో ఎంపీడీవో కార్యాలయంలోని స్టోర్ రూంలో తుప్పుపట్టిపోతున్నాయి. 2016 జూలై మాసంలో 37కంప్యూటర్లను మండలానికి పంపించడం జరిగింది. గత సంవత్సరమే మైనార్టీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అద్దె భవనంలో లేదా తాత్కాలిక భవనంలో శిక్షణనందించాలని సూచించినప్పటికీ సంబంధిత శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి శిక్షణ కార్యక్రమం జరగలేదు. మండలానికి వచ్చిన 37కంప్యూటర్లు ప్రస్తుతం మూలనపడి ఉన్నాయి.

మైనార్టీ నిధులన్నీ వృథా



అధికారుల ఆచరణ సక్రమంగా లేని కారణంగా మైనార్టీ నిధులన్నీ వృథా అవుతున్నాయి. ఇందుకు నిదర్శనమే ఈ కంప్యూటర్ విద్య కోసం పంపిణీ చేసిన కంప్యూటర్లు వృథాగా ఉండడమే. మైనార్టీ నిరుద్యోగులకు కంప్యూటర్ విద్య బోధించాలని నియమనిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం మూలంగా కంప్యూటర్ విద్య అందడం లేదు. దీంతో మైనార్టీలు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు.

- ఎండీ రహ్మత్‌అలీ, కోహీర్

దశరథ్ కుటుంబీకులను పరామర్శించిన ఎంపీ

ఝరాసంగం: జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు సోదరుడు దశరథ్ కుటుంబ సభ్యులను బుధవారం జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ పరామర్శించారు. మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ దశరథ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో హుగ్గెల్లి చౌరస్తా వద్ద మృతి చెందాడు. దశరథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏజాజ్‌బాబా, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బస్వరాజ్‌పాటిల్, రాచయ్యస్వామి, బస్వరాజ్, సంజీవులు బాబు, రాజు, ఏడాకులపల్లి పీఏసీఎస్ చైర్మన్ బస్వరాజ్ పాల్గొన్నారు.



దశరథ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ బీబీపాటిల్

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- **జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్‌అహ్మద్**

జహీరాబాద్‌టౌన్: విద్యార్థులు చదువుతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్‌హమీద్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఒక రోజు కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన విద్యా అవకాశాలైన రిటైల్, సామాజికసేవ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, పత్రికరంగం తదితర వాటిలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. డిగ్రీ తరువాత ప్రైవేట్, ప్రభుత్వ రంగాలైన బ్యాంకింగ్, రైల్వే, సివిల్ సర్వీసెస్ తదితరాలలో అవకాశాలు కల్పించుకుని విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. డీఎస్పీ నల్లమల రవి, ఎంపీఐ యశ్వంత్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, కార్యశాల కన్వీనర్ ఎండీ జలీల్‌లు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఎప్పటికప్పుడు చోటుచేసుకుంటున్న మార్పులను విద్యార్థులు అవగాహన చేసుకుని ఆన్‌లైన్ కోర్సులలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా ఆత్మస్థైర్యంతో తమ సామర్థ్యాలను గరిష్టంగా ఉపయోగించుకుని ఉన్నతమైన లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు కృషి, పట్టుదల, ఏకాగ్రతలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అశోక్, రాజేందర్‌కుమార్, సుజాత, అయేషాబేగం, రాజిరెడ్డి, వీరబాబు, సైదులు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

'క్రీడలపై ఆసక్తిని కనబర్చాలి'

జహీరాబాద్: విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని కనబర్చాలని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. బుధవారం స్థానిక బాగారెడ్డి స్టేడియంలో మండలస్థాయి అండర్-14 క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడడంతో మానసికోల్లాసంతో పాటు శారీరక ఎదుగుదలలో మార్పులు ఉంటాయన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ నల్లమల రవి

ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఆర్డీవో

ఝరాసంగం: మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో బుధవారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం 181సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని ఆర్డీవో అబ్దుల్ అహ్మద్ పరిశీలించారు. మొదట మండల కేంద్రమైన ఝరాసంగంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన అకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సర్వేను ఇంటింటికీ తిరిగి చేట్టాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. వెంట డిప్యూటీ తహసీల్దార్ బలరాం, ఆర్ఐ జుబేర్‌అహ్మద్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ మాసోత్సవాల ముగింపు

ఝరాసంగం: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గత నెల రోజులుగా ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న భజనలు, సప్తాహ్, ఆలయాల్లో ప్రత్యేక పూజలు బుధవారం నాటికి ముగించారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి తెల్లవారుజాము వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుద్రప్పపాటిల్, సృజన్‌పాటిల్ పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో వివిధ అధ్యాత్మిక కార్యక్రమాలు ఆశ్రమ పీఠాధిపతి దత్తగిరిమహారాజ్ నేతృత్వంలో జరిగాయి. గ్రామంలోని భజన ముగింపు కార్యక్రమం జరిగింది. వనంపల్లిలో హనుమాన్‌మందిర్‌లో నెల రోజులుగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం భజన కార్యక్రమ ముగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివమ్మ, కో ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్‌సాబ్, ఎంపీటీసీ వినోద్, గ్రామపెద్దలు నర్సింలుపాటిల్, మల్లన్నపాటిల్, సిద్దన్న, యాదయ్య, ఏసయ్య, భజన మండలి సభ్యులు ప్రభుపటేల్ పాల్గొన్నారు.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహార్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుడ్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్‌షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి
2) ఎ	8) డి	14) ఎ
3) డి	9) బి	15) బి
4) ఎ	10) ఎ	16) బి
5) సి	11) ఎ	17) ఎ
6) బి	12) ఎ	18) బి

19) ఎ	27) ఎ	35) సి
20) సి	28) బి	36) బి
21) డి	29) బి	37) డి
22) ఎ	30) ఎ	38) సి
23) సి	31) బి	39) బి
24) బి	32) సి	40) ఎ
25) డి	33) డి	41) డి
26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి
2) డి	7) సి	12) ఎ
3) బి	8) బి	13) సి
4) ఎ	9) ఎ	14) సి
5) బి	10) డి	15) ఎ

16) సి	23) ఎ	30) బి
17) బి	24) డి	31) ఎ
18) బి	25) సి	32) డి
19) సి	26) సి	33) డి
20) ఎ	27) సి	34) డి
21) డి	28) ఎ	35) సి
22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
